**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: **తేది :21.08.2015**

**విజయవాడ**

# పేదరైతులు, విద్యార్థులపై ప్రభుత్వ నిర్భంధానికి సిపిఐ(యం) ఖండన

తూర్పు గోదావరి జిల్లా తాళ్ళరేవు మండలం కోరంగి గ్రామంలోని 21 మంది మహిళలతో సహా మొత్తం 49 మంది పేద రైతులపై అక్రమంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది.

తూర్పు గోదావరి జిల్లా తాళ్ళరేవు మండలంలో ప్రభుత్వ భూమిని చాలాకాలం సాగు చేసుకుంటున్నారు. తప్పుడు రికార్డులతో ఒక భూస్వామి ఆ భూమిని 20.08.2015న స్వాధీనం చేసుకోవడానికి వచ్చాడు. పేదరైతులు అడ్డుకోగా పోలీసులు లాఠీఛార్జి చేశారు. భూస్వామి అనుచరులు దాడిచేశారు. ఒక దళితుని చెయ్యి విరిగింది. దాడి చేసిన వారిపై ఎటువంటి చర్య తీసుకోకపోగా 21 మంది మహిళలు, 28 మంది పురుషులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. పోలీసు అధికారులు భూస్వామి కొమ్ము కాసి తప్పుడు కేసులు మోపడం దుర్మార్గం. ఈచర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. కేసులు ఉపసంహరించుకుని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## విద్యార్థి సంఘ నాయకులపై నిర్భంధం

కడప నగరంలోని నారాయణ కాలేజిలో ఇద్దరు విద్యార్థినుల మృతి ఘటనపై ఆందోళన చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ., ఎ.ఐ.ఎస్.ఎఫ్. తదితర విద్యార్థి సంఘ నాయకులు 14 మందిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. వీరందరినీ 19.08.2015 రాత్రి జైలుకు పంపారు. ఇదే ఘటనపై గుంటూరులో ఆందోళన చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ నాయకులపై విచక్షణా రహితంగా లాఠీఛార్జి చేసి, రోడ్లపై ఈడ్చుకు వెళ్ళారు.

ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేస్తున్న వారిపై నిర్భంధం ప్రయోగించడం గర్హనీయం. ప్రభుత్వ ఈ నిర్భంధ చర్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ నిర్భంధాన్ని ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి విజ్ఞప్తి చేస్తున్నది.

అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, తప్పుడు కేసులు ఉపసంహరించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**

**రాష్ట్ర కార్యదర్శి**